క్లుప్తంగా

విద్యార్థులకు సత్కారం



పదో తరగతి విద్యార్థినికి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

భీమవరం: ఇటీవల ప్రకటించిన పది పబ్లిక్ పరీక్షల్లో పట్టణంలో అత్యధిక మార్కులు సాధించిన టి మోహితశ్రీని గన్నాబత్తుల తుల సమ్మ పెదతాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గన్నాబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ టెన్త్ పరీక్షల్లో మోహితశ్రీ 584 మార్కులు సాధించడం అభినందనీయమ న్నారు. తమ ట్రస్ట్ ద్వారా ప్రతిభా వంతులైన విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామ న్నారు. అనంతరం మోహితశ్రీకి ప్రశంసాప త్రం, జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమం లో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగ సాయి, పుప్పాల శేషు, భోగేశ్వరరావు, నరహ రిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఓటరు చైతన్య కార్యక్రమంలో చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

భీమవరం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని భీమవరం ఆర్ఆ ర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన అన్నారు. కళాశాలలో ఓటరు చైతన్య కార్యక్రమం ముగింపు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యువతరం జాతి అభ్యున్నతి మార్గంలో ముందుండి ప్రయనిం చాలని ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను విస్తృతం గా ప్రచారం చేయాలన్నారు. ఓటరు చైతన్య కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు నిర్వ హించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, స్లోగన్స్ రచన వంటి వాటిపై పోటీలు నిర్వహించి విజేతలైన కె పూజిత, డి వెంకటల క్ష్మి, ఎస్‌కే ఉమర్‌అలీషా, కె కార్తీక్‌లకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాకుమాని శ్రీని వాసరావు, ధనుంజయ, పి రాజశేఖర్, సిహెచ్ సత్యనారాయణ, పి అమూల్యరావు, ఎల్ నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉండి: కోలమూరు 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేష న్‌లో కోలమూరు ఫీడర్ నందు వార్షిక మరమ్మ తుల నిమిత్తం మంగళవారం ఉదయం 8 నుం చి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇం జనీర్ ఫీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. కోలమూరు ప్రజలు, ఆక్వా రైతులు గమనించి సహకరిం చాలని ఆయన కోరారు.

గురువుకు సత్కారం



భీమరాజుమాస్టారు దంపతులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

పాలకోడేరు: ప్రతి ఒక్కరూ సమాజం పట్ల, సం సారం పట్ల బాధ్యత కలిగియుండాలని రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కలిదిండి భీమరాజు ఉద్బోధించారు. సోమవారం భీమవరంలో ఉంటున్న ఆయన్ను పూర్వ విద్యార్థులు సోము కుసుమ గుప్త, కూర్మాల శ్రీనివాసరావు తదితరులు కలిసి ఆ దంపతులను ఘనంగా సత్కరించారు. తన వద్ద చదువుకున్న విద్యార్థులు ఇన్నేళ్ల తరువాత కూడా తనను గుర్తుంచుకోవడంపై ఆయన సం తోషం వ్యక్తం చేశారు. శృంగవృక్షంలోని ప్రాథ మిక పాఠశాలను అప్పటి ఎమ్మెల్యే, దాతల సహకారంతో ఎంతో అందంగా కట్టించినట్లు ఆనాటి సంగతులను గుర్తు చేసుకున్నారు.

ఓటు వేయడాన్ని బాధ్యతగా గుర్తించాలి

నరసాపురం డీఎస్పీ శ్రీనివాస్



నరసాపురం : విద్యా ర్థులు ఓటు వేయ డాన్ని బాధ్యతగా గుర్తించాలని నరసా పురం డీఎస్పీ జి.శ్రీని వాస్ సూచించారు. వైఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం, ఎన్ని కల బాధ్యతలు అనే అంశంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్ఎస్ ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు విధులు అప్పగిస్తామ న్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ ఉద్యో గులతో పాటు పని చేసే అవకాశం గొప్పద న్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహిస్తే ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు పోస్టల్ బ్యాలెట్ కల్పించే వెసులుబాటు కూడా ఉందన్నారు. ముందు కచ్చితంగా ఓటు హక్కు వినియోగంపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు.

జనం మెచ్చిన నాయకుడు జగనన్న

- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- పట్టణంలో జోరుగా ఎన్నికల ప్రచారం



20వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



దొంగపిండిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశం చౌక్): జనం మెచ్చే నేత జగన న్నను మళ్లీ ఆశీర్వదించి, గెలిపిస్తే సంక్షేమ పథకాలు మళ్లీ మీ ఇంటికే వస్తాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని 20, 18, 19, 16, 3 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మాయ మాట లను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఇచ్చిన హామి లను చిత్తశుద్ధితో అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని ఆయన తెలిపారు. కేవలం 58 నెలల్లో సంక్షేమం, అభివృద్ధి చేసి చూపిం చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. భీమవరం పట్టణం వైఎస్సార్ సీపీ హయాంలోనే అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో 39 వార్డులు, ఉండగా, ప్రతి వార్డులో కూడా తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో సం క్షేమ పాలన జగనన్నతోనే సాధ్యమని తెలిపారు. మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు అబద్ధపు వాగ్దా నాలతో వస్తున్నారని, నమ్మి మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి చేయగలిగింది మాత్రమే మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. తప్పనిసరిగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేలా కృషి చేస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని అన్నారు. గడచిన ఐదేళ్లలో దేశానికే ఆదర్శమైన పాలన జగనన్న అందించారని, చంద్రబాబు ప్రజలకు ఉప యోగపడే ఏ ఒక్క పనైనా చేశారా అని ప్రశ్నించారు. అధికారం కోసమే ఆచరణ సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజల వద్దకు కూటమి పేరుతో వస్తున్నారని వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపుని చ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాలను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, మెంటే బల రాం, భోగిరెడ్డి హనుమాన్, గోపిశెట్టి సుబ్బారావు, కోడే విజయలక్ష్మీ, యుగంధర్, మాదిరెడ్డి శ్రీని వాస్, నందమూరి ఆంజనేయులు, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, రవిచంద్రశేఖర్, బొబ్బిలి రాము, గుత్తుల భాస్కర్, గంధం సీతారాం, మాదాసు రంగబాబు, షేక్ రబ్బాని,షేక్ అన్సారీ, పేరిచర్ల సత్యనారాయణరాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, వేంద్ర దుర్గా, అల్లూరి నాగవల్లి, యడ్ల పుష్పా, పెచ్చేటి ప్రసాద్, భూరసాపు లక్ష్మీ, మారోజు గణేష్, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం జగనన్న అజెండా

భీమవరం అర్బన్: పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు రూపొందించారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని సోమవారం సాయంత్రం మేమంతా సిద్ధం యాత్రను దొంగపిం డి నుంచి ప్రారంభించి కొత్తపూసలమర్రు, గూట్ల పాడు, తోకతిప్ప గ్రామాల మీదుగా కొనసాగి లోసరిలో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసు కువచ్చారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, విదేశీ దీవెన అందిస్తూ వారికి మేనమావ వలె ప్రోత్సహించారన్నారు. దీంతో మన విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడుతున్నార న్నారు. టీడీపీలో చంద్రబాబు కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ పరిచి విద్యా వ్యవస్థను ప్రైవేట్ పరం చేశారని గుర్తు చేశారు. దీంతో వేలకు వేలు ఖర్చుపె ట్టాల్సి వచ్చిందన్నారు. కనీసం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో వేలకు వేలు ఖర్చు పెట్టేవారని గుర్తు చేశారు. తీర ప్రాంత గ్రామాలైన దొంగపిండి, కొత్తపూసలమర్రు, గూట్లపాడు, గొల్లవానితిప్ప, లోసరి, తోకతిప్ప గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందజేసేందుకు ఎల్‌జీపాడు సీసీ లైనింగ్ నిర్మాణానికి కృషి చేశానన న్నారు. నియోజకవర్గంలో తనకు, నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు 2 ఓట్లు ఫ్యాన్‌పై వేసి అఖండ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరి చర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, మండల వైస్ ఎంపీపీ తిరుమాని గం గా భవాని, జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్‌లు జల్లా కొండయ్య, ఒడుగు ముత్యాల రావు, తిరుమాని శ్రీను, రామాని శివాజీ వర్మ, ఎం పీటీసీలు తిరుమాని తులసీరావు, బొమ్మిడి కొం డరాజు, మాజీ సర్పంచ్ తిరుమాని బాలచంద్ర రావు, రేవు రాంబాబు, కొప్పర్తి సత్యనారాయణ, నామన మహేష్, యాతం రామస్వామి (సాయి), చెలంకూరి సత్యనారాయణమూర్తి, చిల్లే వెంకటేష్, కోళ్ల బాలకృష్ణ, నాగిడి నారాయణస్వామి, రేవు పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలబడేది జగనే

- ఉండి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు
- పాములపర్రులో పాదయాత్రగా ఎన్నికల ప్రచారం



కొండగూడెంలో స్థానికులతో మాట్లాడుతున్న పీవీఎల్, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసరాజు



పీవీఎల్‌కు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు



పెదకాపవరంలో నిర్వహిస్తున్న మోటర్ సైకిల్ ర్యాలీ



ఓట్లు అభ్యర్థిస్తున్న పీవీఎల్ నరసింహరాజు

ఉండి: మరోసారి ప్రజల భవిష్యత్‌కు వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి గ్యారంటీ అని, ఆయన చేతుల్లోనే రాష్ట్రాభివృద్ధి, పేదల అభివృద్ధి సాధ్యమని ఉండి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసిం హరాజు అన్నారు. సోమవారం మండలంలోని పాములపర్రులో పార్టీ గ్రామ అధ్యక్షుడు వర్రే పైడియ్య, మాజీ సర్పంచ్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ తాటిపట్టి పెదవీరప్ప, మాజీ సర్పంచ్ నక్కా చెన్నకేశవరావు ఆధ్వర్యంలో పాద యాత్ర నిర్వహించారు. పీవీఎల్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు(వా సు)తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం పీవీఎల్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఎవరిమాటకైనా విలువుంది అంటే అది ఒక్క జగ న్‌మోహన్‌రెడ్డి మాటకేనని అన్నారు. అందుకే గతంలో ఇచ్చిన ప్రతీ మాటకు కట్టుబడి ఐదేళ్ల పాలన అద్భుతంగా చేశారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారని, ఇప్పుడు మరోసారి పేదవాడి పక్షాన నిలబడేలా మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలవడం జగన్‌మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమా బాలను గెలిపించాలని పీవీఎల్ కోరారు. కార్యక్ర మంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరా జు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆం జనేయరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర రావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, మంగిన శ్రీహరి, నక్కా వెంకప్ప, చవ్వాకుల మహేష్, దానం విద్యాసా గర్, అనిపే నాగేశ్వరరావు, మోపిదేవి గంగయ్య, సువ్వారి రాజబాబు, అల్లూరి రాంబాబురాజు, అంగర రాంబాబు, శేషాద్రి శ్రీను, రాయి సతీష్, పాటూరి దొరబాబు, బొచ్చా అచ్చారావు, వెకం ట్రాజు, కరిమెరక మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు: మండలంలోని పెదకాపవరం గ్రామం లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర సింహరాజు సోమవారం విస్తృతస్థాయిలో ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. పాములపర్రు నుం చి పెదకాపవరం వరకు పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులతో ర్యాలీ నిర్వహించారు. ప్రజలు అడగడుగునా ఆయనకు బ్రహ్మరథం పలికారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కఠారి రామకృష్ణ (రాము), ఎంపీపీ కటారి జయలక్ష్మి, జెడ్పీటీసీ వేగేశ్న వెంకటరాజు, ఏఎంసీ చైర్మన్ రసూల్ బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు అంబటి రమేష్, అన్యం కృష్ణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు గాలి సామ్రా జ్యం, సర్పంచ్ పూసల బేబీ స్వేతు, పాతపాటి శ్రీనివాసరాజు, కట్రెడ్డి మోహన్, సుధాకర్, కటారి కేశవరావు, మండలంక జాన్‌వెస్లీ, ఆంజనే యులు, జి.ధనరాజు, కొత్తకోట పెద్దిరాజు, పల్లిర మేష్, కఠారి శ్రీనివాసరావు, శ్రీకాంత్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

శివరామరాజు అమ్ముడుపోయాడు

రఘురామకృష్ణరాజు ఆరోపణలు

భీమవరం: తెలుగుదేశం పార్టీ తరఫున ఉండి నియో జకవర్గం సీటు ఆశించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజుపై ప్రస్తుతం టీడీపీ అభ్యర్థిగా ఉండి నియోజకవర్గ బరిలో ఉన్న కె.రఘురామకృష్ణరాజు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన వీడియో నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. శివ ఎల్లో ముసుగు ఎప్పుడో తొలగిపోయిందని ఈ సంద ర్భంగా ఆయన చెప్పారు. శివరామరాజు జగన్ గూటి పక్షేనని, ఎస్సీ ప్రాంతాల్లో ఫ్యాన్‌కే ఓటు వేయాలని చెబుతున్నాడన్నారు. శివరామరాజుకు వైఎస్ జగన్ రెండు విడతల్లో రూ.20 కోట్లు ఇచ్చి నట్టు ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. తీసుకోలేదని శివరామరాజు ప్రమాణం చేసి చెప్పగ లరా అని ఆయన ప్రశ్నించారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

పెనుగొండ: ఎన్నికలు కీలక దశకు చేరుకొన్నాయని యంత్రాంగం విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉం డాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి స్వామి నాయుడు అన్నారు. సోమవారం నియోజకవర్గంలో సహాయ రిటర్నింగ్ అధికారులతో పోలింగ్ స్టేషన్ల పరిస్థితిని సమీక్షిం చారు. నియోజకవర్గంలో నాలుగు మోడల్ పోలింగ్ కేంద్రాలతో పాటు, ఒకటి మహిళలకు, ఒకటి దివ్యాంగ ఓటర్ల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు వివరిం చారు. నాలుగు ఎంసీసీ బృందాలు నియమించా మన్నారు. సువిధ యాప్‌లో 117 అనుమతులను పెట్టుకోగా 112కి అనుమతులు ఇచ్చామని తెలిపారు.

ఉండి బరిలో 13 మంది అభ్యర్థులు

ఉండి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసిన తరువాత ఉండి బరిలో 13 మంది అభ్యర్థులు నిలిచారు. మొత్తం 21 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలన అనంతరం అధికారులు 17 నామినేషన్లకు ఆమోదం తెలిపారు. సోమవారం నామినేషన్ల ఉప సహంహరణలో నలుగురు అభ్యర్థులు తమ నామి నేషన్లను ఉపసంహరించుకున్నారు. స్వతంత్ర అభ్య ర్థులు నవీన్‌వర్మరాజు ఇందుకూరి, వేగేశ్న సూర్యనా రాయణరాజు, సుధీర్‌వర్మ తోటకూరలతోపాటు భారత చైతన్య యువజనపార్టీ అభ్యర్థి గుడిగంట వెంకటేశ్వరరావు తమ నామినేషన్లు ఉపసంహరిం చుకున్నారు. దీంతో బరిలో 13 మంది అభ్యర్థులు నిలిచారని ఆర్ఓ సీవీ ప్రవీణ్‌ఆదిత్య తెలిపారు.

బరిలో నిలిచిన అభ్యర్థులు

ఉండి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి పీవీ ఎల్ నరసింహరాజు(ఫ్యాన్), టీడీపీ నుంచి కను మూరు రఘురామకృష్ణంరాజు (సైకిల్), ఆల్ ఇం డియా ఫార్వర్డ్‌బ్లాక్ నుంచి వేటుకూరి వెంకటశివరా మరాజు (సింహం), కాంగ్రెస్ అభ్యర్థి వేగేశ్న వెంక టగోపాలకృష్ణంరాజు (హస్తం), బహుజన సమాజ్ పార్టీ నుంచి మల్లిపూడి షర్మిల (ఏనుగు), పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి అల్లూరి సతీష్‌చంద్రకు మార్ (ఫ్లూట్), నేషలిస్టు జనశక్తి పార్టీ నుంచి కడియం సూరిబాబు (డ్రిల్ మెషీన్), అఖిల భారతీయ జనసం ఘ్ నుంచి ముదుండి రవివర్మ (సితార),, నీతి నిజాయితీ పార్టీ అభ్యర్థి పీ శివరామరాజు (కొబ్బరి తోట), స్వతంత్ర అభ్యర్థులుగా దిడ్ల ప్రేమ్‌కుమార్ (ఉంగరం), కూనపరాజు వెంకటకృష్ణంరాజు (బ్యాట్), గాజుల శివ అలియాస్ కోలమూరు శివ (ఈల), సతీష్‌రాజు దండు (సీసీటీవీ కెమెరా).

ఉండిలో విజయం వైఎస్సార్ సీపీదే



యండగండిలో ప్రచారం నిర్వహిస్తున్న పీవీఎల్ సోదరుడు గోపాలకృష్ణంరాజు

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మంచే వైఎస్సార్ సీపీ విజయానికి దోహదపడుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీ ఎల్ నరసింహరాజు సోదరుడు గోపాలకృష్ణంరాజు అన్నారు. సోమవారం మండలంలోని యండగం డిలో గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, పార్టీ నేతలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను నూటికి నూరుశాతం నెరవేర్చి ఓట్లు అభ్యర్థిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించేందుకు ప్రజలం తా సిద్ధంగా ఉన్నారని, ఉండిలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఉండిలో గత ఎన్నికల్లో ఓటమి చవిచూసినా పీవీఎల్ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉన్నారని అన్నారు. టీడీపీ నుంచి ఒక అతిథి ఉండికి వచ్చి పోటీ చేస్తున్నారని, ఆయనకు ఓట్లు వేసి గెలి పిస్తే ఏదైనా సమస్య వస్తే ఢిల్లీకి వెళ్లి చెప్పుకోవాల్సిం దేనని అన్నారు. కానీ పీవీఎల్ నిత్యం ప్రజలకు అం దుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ప్రజలు తమ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా పీవీఎల్‌ను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని గోపాలకృ ష్ణంరాజు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జీ చినకృ ష్ణమూర్తి, టమటమల గోపాలకృష్ణమూర్తి, మంతెన రామరాజు, వేగేశ్న వేణు, వెంపటాపు చిన్నా, దండు సూరపురాజు, పైలా శ్రీను, పీవీ రాము, వేగేశ్న చంటి రాజు, ఉపసర్పంచ్ మానుకొండ నాగరాజు, వర్ధనపు ప్రసంగి, ఏనుగుపల్లి ఏసురాజు, ముక్కు వెంకటేశ్వ రరావు, జంగ ఇస్సాకు, జొదుల రాజీవ్‌కుమార్, బొడ్డు సూరమ్మ, ఏనుగుపల్లి విజయమ్మ, మానుకొం డ మరియమ్మ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిత్రకారులకు సత్కారం



భీమవరంలో చిత్రకారులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: చిత్ర కళ రంగానికి రాజా రవివర్మ ఆద్యుడని, చిత్రకారునిగా రామాయణ, మహాభా గవత ఘట్టాలను చిత్రాలుగా చిత్రీకరించారని అర సవల్లి ఈశ్వరమ్మ వెంకటాచారి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అరసవల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ జయంతి సందర్భంగా జిల్లాలోని పలువురు ప్రముఖ చిత్రకారులను అరసవల్లి ఈశ్వరమ్మ వెంక టాచారి చారిటబుల్ ట్రస్ట్, శ్రీవిజ్ఞానవేదిక సం యుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భీమ వరం పెయింటర్స్‌అండ్ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షుడు పరిమి రామకృష్ణ, గౌరవాధ్యక్షుడు గ్రంధి నర్సింహమూర్తి మాట్లాడుతూ రవివర్మ మహారాజా కుటుంబంలో జన్మించినా చిత్రకారు నిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచారన్నారు. అనంతరం జిల్లాలోని ప్రముఖ చిత్రకారులు ఎస్ఎంవి మూర్తి (పాలకొల్లు), నిమ్మల సాయినాథ్(కాళ్ళ),ఎ ఇళ యరాజా (తణుకు), కొసన భాస్కరరావు (పాలకొల్లు), కట్టా మహేష్ (భీమవరం)లను రవివర్మ స్మారక అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొన్న రంగారావు, చెరుకువాడ రం గసాయి, కలిగొట్ల గోపాలశర్మ, డిఆర్ నాగేశ్వర రావు, నరహరశెట్టి కృష్ణ, తాళ్ళ సుబ్రమణ్యం తదిత రులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

పెనుగొండ: ఆచంట మండలం కొడమంచిలిలో సోమవారం ఆర్యవైశ్య రామాలయం వద్ద ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేం ద్రాన్ని ప్రారంభించారు. మూడున్నర దశాబ్దాలుగా ప్రతి ఏటా వేసవి కాలంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ పచ్చిగోళ్ల సత్యనారాయణ మూర్తి చలివేంద్రాన్ని ప్రారంభించగా, కొడమంచిలి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బాలనాగు శ్రీనివాస రావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కాజ వెంకటేశ్వర రావు, కొల్లేపల్లి సాయిబాబా, కొల్లేపర వెంక న్నబాబు, కాజ రాజా తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం



స్వామివారి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: శ్రీఆదికే శవ ఎంబెరుమానార్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగం గా సోమవారం రాత్రి నరసా పురం పట్టణంలో రథోత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుంచి ఉత్సవ విగ్ర హాలను తీసుకువచ్చి రథంలో ఉంచారు. అనంతరం రథోత్స వాన్ని ఆలయ ఫౌండర్ ట్రస్టీ పుప్పాల ఆదినారాయణ, పుప్పాల వెంకట కృష్ణారావు కుటుంబ సభ్యులు నిర్వ హించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్య వేక్షించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రథాన్ని లాగడంలో పోటీపడ్డారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

పెనుగొండ: ఎన్నికల పోలీస్ పరిశీలకుడు శైలేష్ కుమార్ సిన్హా సోమవారం ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. పెనుగొండలోని 57, వడలిలోని 07, 08, 09, 10 రామన్నపాలెంలోని 24, 25 ఘటాల దిబ్బ లోని 18, నడిపూడిలోని 80, ములపర్రులోని 74, దేవలోని 72 నెంబర్ల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఐ నక్కా రజనీకుమార్, ఎస్సై ఎస్‌కే సుబానీ తదితరులు పాల్గొన్నారు.